RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 356 పేజీలు - 05 వెల - 04/- మంగళవారం 10 సెప్టెంబర్ 2024



## జగన్ పాస్‌పోర్ట్ కేసులో తీర్పును
# రిజర్వ్ చేసిన ఏపీ హైకోర్టు

విజయవాడ, ఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 9:
మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ పాస్‌పోర్ట్ కేసులో తీర్పును ఏపీ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఈ అంశంలో ఎల్లుండి తీర్పును వెలువరించనుంది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది.సార్వత్రిక ఎన్నికల్లో జగన్ అధికారం కోల్పోవడంతో ఆయన డిప్లొమేటిక్ పాస్‌పోర్ట్ రద్దయింది. దీంతో ఆయన జనరల్ పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే కోర్టు నుంచి ఎన్‌వోసీ కావాలని పాస్‌పోర్ట్ కార్యాలయం అడిగింది. దీంతో జగన్ విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఏడాదికి పాస్‌పోర్ట్ ఇవ్వాలని ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే తనకు అయిదేళ్లకు పాస్‌పోర్ట్ కావాలంటూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం సుదీర్ఘ వాదనలు విన్నది. అనంతరం తీర్పును వాయిదా వేసింది.

# ఉత్తరాంధ్ర విలవిల

## పూరి తీరాన్ని తాకిన తుపాన్
## -ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు

### కోస్తాకు వాన గండం
### -అల్లకల్లోలంగా సముద్రం
### కళింగపట్నం, విశాఖపట్నం, గంగవరం, కాకినాడ పోర్టుల్లో మూడో నంబరు హెచ్చరికలు



విశాఖ : ఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 9:
బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాన్ నేటి మధ్యాహ్నం ఒడిశాలో పూరి వద్ద తీరాన్ని తాకింది.. ఈ తీరం పూర్తిగా దాటేందుకు మూడు గంటలు పడుతుందని వాతావరణ శాఖ ప్రకటించింది. దీని ప్రభావంతో ఒడిశాతో పాటు ఎపిలోని ఉత్తరాంధ్ర, కోస్తా తీర ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. తీరం వెంబడి 70 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి..%వాయుగుండం ప్రభావంతో సముద్రం అల్లకల్లోలంగా మారింది. గంటకు గరిష్ఠంగా 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నట్లు విశాఖ వాతావరణ కేంద్రం ముఖ్య అధికారి కేవీఎస్ శ్రీనివాస్ తెలిపారు. ఈ గురువారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. కళింగపట్నం, విశాఖపట్నం, గంగవరం, కాకినాడ పోర్టుల్లో మూడో నంబరు హెచ్చరికలు జారీ చేశారు. మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నం పోర్టుల్లో ఒకటో నంబరు ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు.ఈ ప్రభావంతో రాగల 48 గంటల్లో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. మిగతా 2లో

# ప్రజల కోసం జీవితాంతం పనిచేస్తాను..!

**-వరద బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉంటాం.**
**-9 రోజులపాటు చేసిన పనులపై సంతృప్తిగా ఉన్నాం.**
**-వరద బాధితులకు మనోధైర్యం ఇవ్వాలనేదే మా లక్ష్యం.**
**-బుడమేరు నుంచి కొల్లేరుకు నీరు వెళ్లకుండా కబ్జాలు**
**-అధిక వర్షాలు, గత పాలకుల పాపాలు ఇప్పుడు శాపాలుగా మారాయి.**
**-జటిలమైన సమస్యను సమన్వయంతో పరిష్కరిస్తాం.**
**-ఆప్కో, ఇతర సంస్థల వద్ద వస్త్రాలు తెచ్చి బాధిత ప్రజలకు పంపిణీ చేస్తాం.**
**-9వరోజు విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**



ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 09:
'ప్రజల కోసం తాను జీవితాంతం పని చేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తొమ్మిదోరోజు విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సీఎం స్వయంగా బాధితులకు అందుతున్న సహాయక చర్యలను అడిగి తెలుసుకున్నారు. వరద బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బాధితుల బాధలను చూసి, కష్టాలు విని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక వర్షాలు, గత పాలకుల పాపాలు ఇప్పుడు ప్రజలకు శాపాలుగా మారాయన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, ఉదయం నిద్ర లేచింది మొదలు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ విజయవాడలో వరదలపై యుద్ధం చివరి దశకు వచ్చిందని తెలిపారు. మిగతాది 2లో...

## గత ప్రభుత్వ నిర్లక్ష్యం నేడు ప్రజలకు
# శాపంగా మారింది.!

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.



ఆంధ్ర ప్రగతి ఏలూరుసెప్టెంబర్ 09:
బుడ వారిపై గత ప్రభుత్వ నిర్లక్ష్యం నేడు ప్రజలకు వరదల రూపంలో శాపంగా మారిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్అన్నారు. సోమవారం కాకినాడ జిల్లాలోని ఏలేరు రిజర్వాయర్ వరద ప్రాంతాల్లో పవన్ కళ్యాణ్ పర్యటించారు. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలులోని జగనన్న కాలనీలో పర్యటించారు.
ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ..
ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఎప్పటికప్పుడు కాకినాడ కలెక్టర్ షణ్మోహన్ సగిలితో మాట్లాడుతూనే ఉన్నాను. ముంపు ప్రభావిత ప్రాంతాలలో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశాను. సుద్ధగడ్డ వాగు సమస్యకు ఇక్కడి ఎమ్మెల్యేగా పూర్తి స్థాయి పరిష్కారం చూపుతాను.
గత ప్రభుత్వం జగనన్న కాలనీలు పేరుతో చేసిన తప్పులకు ప్రజలు నష్టపోయారు. ఆ తప్పులను కూటమి ప్రభుత్వంలో మేము సరి చేయాల్సిన అవసరం ఏర్పడింది. గొల్లప్రోలులోని జగనన్న కాలనీ స్థలాన్ని లోతట్టు ప్రాంతంలో కొనేశారు. రూ. 30 లక్షల ఎకరా భూమి మార్కెట్ ధరను రూ. 60 లక్షలు చెల్లించి కొన్నారు.
ఏలేరు రిజర్వాయర్ వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షించి తగు సూచనలు ఇస్తున్నాం. ప్రజల బాధలు వెతలు స్వయంగా పరిశీలించేందుకే ఈ రోజు ఆరోగ్యం సరిగా లేకపోయినా క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చాను. మిగతా 2లో

## ప్రకాశం బ్యారేజ్ ను బోట్లు ఢీకొన్న కేసు..
# నిందితులకు రిమాండ్.!

**-బోట్లు ఢీకొన్న కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు.**
**-నిందితులు ఉషాద్రి, రామ్మోహన్ లకు 14 రోజుల రిమాండ్.**
**-విజయవాడలోని జిల్లా జైలుకు నిందితుల తరలింపు.**



ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 09:
ప్రకాశం బ్యారేజీని భారీ బోట్లు ఢీకొట్టిన ఘటనలో విజయవాడ పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. కుక్కలగడ్డకు చెందిన ఉషాద్రి, సూరాయపాలెంకు చెందిన కోమటిరెడ్డి రామ్మోహన్ ను అదుపులోకి తీసుకున్నారు. వీరిని విజయవాడ కోర్టులో ప్రవేశపెట్టారు. కేసును విచారించిన కోర్టు... ఇద్దరు నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో నిందితులను పోలీసులు జిల్లా జైలుకు తరలించారు.
మరోవైపు బ్యారేజ్ ను ఢీకొన్న బోట్లకు వైసీపీ రంగులు ఉండటంతో ఈ ఘటన వెనుక కుట్ర కోణం ఉండొచ్చేమోనని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితులకు కోర్టు రిమాండ్ విధించడంతో ఘటనపై లోతైన దర్యాప్తు జరిపేందుకు నిందితులను పోలీసులు కస్టడీకి కోరే అవకాశం ఉంది.

## చంద్రబాబు అక్రమ అరెస్టు తోనే
# వైసీపీ పతనానికి నాంది.!

**-చంద్రబాబుపై అవినీతి ఆరోపణలను రాష్ట్ర ప్రజలు నమ్మలేదు.**
**-ఓటుతో సైకో పాలనను సాగనంపారు.**
**నంద్యాల నుంచే సైకో అరాచక పాలనకు చరమగీతం.**
**-రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**



2లో

# బురద రాజకీయానికి బ్రాండ్ అంబాసిడర్ వైఎస్ జగన్..!



# చంద్రబాబు అక్రమ అరెస్టు తోనే వైసీపీ పతనానికి నాంది.!

**-రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 09:
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా మచ్చలేని ప్రజానాయకుడిగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, కార్య దక్షత కలిగిన నాయకుడిగా అహర్నిశలు ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి టెర్రరిస్ట్ పాలనను తలపింపచేసిన సైకో జగన్ ప్రభుత్వానికి ప్రజలందరూ తిరుగులేని విధంగా ఓటుతో బుద్ధి చెప్పి 11 సీట్లకు పరిమితం చేశారని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో టెర్రరిస్టు పాలనను తలపించేలా సైకో జగన్ నేతృత్వంలో ఐదేళ్ల వైసీపీ పాలన లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోలుకోలేని విధంగా నష్టపోయిందని ధ్వజమెత్తారు.

చంద్రబాబుపై అవినీతి ఆరోపణలను రాష్ట్ర ప్రజలు నమ్మలేదని అన్నారు.

నంద్యాల నుంచే సైకో అరాచక పాలనకు చరమగీతం పాడి ఓటుతో సైకో పాలనను సాగనంపారని మంత్రి పేర్కొన్నారు.

ప్రజా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారు అక్రమఅరెస్టుకు ఏడాది అయిందన్నారు.

14 సంవత్సరాలు చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం ధ్యేయంగా పాలన చేశారని,నీతి, నిజాయితీ, చట్టబద్ధత, పారదర్శకత చంద్రబాబు ప్రత్యేకత అని ప్రజలందరూ విశ్వసించడంతోనే చంద్రబాబును అక్రమ అరెస్టు చేస్తే వర్గాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరు ఖండించారని పేర్కొన్నారు.

అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం చంద్రబాబు అరెస్టును ఖండించాయని, దేశవ్యాప్తంగా మద్దతు పలికారని,70 దేశాల్లో చంద్రబాబుకు సంఘీభావ ప్రదర్శనలు చేసిన విషయం దేశ రాజకీయాల్లోనే ఒక మచ్చలేని నాయకుడికి ప్రజా మద్దతు ఏ స్థాయిలో ఉంటుందో నిరూపణ జరిగిందని పేర్కొన్నారు.

జైలు నుంచి విడుదలైన రోజు రాజమండ్రి నుండి విజయవాడ చేరడానికి రాత్రంతా జనం రోడ్లపై జాగారం చేసి చంద్రబాబుకు స్వాగతం పలకడం వల్ల తెల్లవారేదాకా అంటే 12 గంటలు పట్టిందని,అరెస్టు అయిన ఏ రాజకీయ నేతకు ఇలాంటి సంఘీభావం రాలేదంటే అతిశయోక్తి కాదని అన్నారు.

వేధింపులే లక్ష్యంగా ఎలాంటి సాక్ష్యాలు లేని, నిరాధారమైన ఆరోపణలతో సైకో జగన్ ప్రభుత్వం చంద్రబాబుపై స్కిల్ డెవలప్మెంట్ లో అవినీతి కి పాల్పడ్డారంటూ అక్రమ కేసులు బనాయించారని విమర్శించారు.

చంద్రబాబుకు నేర ఘటనలో భాగస్వామ్యం ఉన్నట్లు ప్రాథమికంగా కనిపించడం లేదు. రికార్డులను పరిశీలిస్తే కేసు నమోదు చేసిన 22 నెలల తరువాత ఆయనను నిందితుడిగా చేర్చినట్లు



స్పష్టమవుతున్నది. అంతేకాక ఆయనను అరెస్టు చేయడానికి ముందు మాత్రమే నమోదు చేసినట్లు తేటతెల్లమవుతుంది." అని హైకోర్టు వ్యాఖ్యానించడమే చంద్రబాబుపై కావాలనే అక్రమ కేసులు నమోదు చేసి , అర్ధరాత్రి అరెస్టు చేసి జైలుకు పంపి సైకో ప్రభుత్వం రాక్ష సానందం పొందిన విషయం స్పష్టమవుతుందని అన్నారు.

4 దశాబ్దాలుగా ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ ఎటువంటి మచ్చ లేని నారా చంద్రబాబునాయుడు ను జగన్ రెడ్డి తప్పుడు కేసులతో అక్రమంగా అరెస్టు చేసి నేటికి ఏడాది అయిందని,ఈరోజు యావత్ తెలుగుజాతి మరిచిపోలేని రోజని,ఏ తప్పూ చేయకపోయినా, అవినీతికి పాల్పడినట్లు ఎటువంటి ఆధారం లేకపోయినా జగన్ రెడ్డి అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మంత్రి ఫరూక్ సైకో జగన్ పై నిప్పులు చెరిగారు.

ఐదేళ్ల జగన్ పాలన మొత్తం టెర్రరిస్టు పాలనను తలపిస్తూ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే కేసు, నిలదీస్తే అక్రమ అరెస్టుగా సాగిందని అన్నారు.

జగన్ డైరెక్షన్ తో నే 2023 సెప్టెంబర్ 9న చంద్రబాబునాయుడు ను నాటి డీఐజీ కొల్లి రఘురామిరెడ్డి వేలాది మంది పోలీసులను తరలించి నంద్యాల లో అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేసినప్పుడు రోడ్ల మీదకు వచ్చిన ప్రజలపై కూడా పోలీసులు లాఠీలతో దాడులు చేశారని ఫరూక్ గుర్తు చేశారు.

యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్ మెంట్ లో మొదట రూ.3 వేల కోట్ల అవినీతి అని, ఆ తర్వాత రూ.300 కోట్లు అని, ఆ తర్వాత రూ.30 కోట్లు అని.. చివరికి 3 పైసలు కూడా అవినీతికి పాల్పడినట్లు సైకో నాయకులు నిరూపించలేకపోయారని ఎద్దేవా చేశారు.

53 రోజులపాటు రాజమండ్రి జైలులో మొదట ఎటువంటి వసతులు లేకుండా వ్యక్తి గతంగా తీవ్ర వేధింపులకు గురిచేశారని న్యాయస్థానం ఆదేశంతోనే కనీస వసతులు ఏర్పాటు చేశారని,వైసీపీ అవినీతి, అరాచకాలకు, అక్రమ అరెస్టులకు నిరసనగా తెలుగు ప్రజలు చరిత్రలో నిలిచిపోయేలా వైసీపీని 11 సీట్లకే పరిమితం చేస్తూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

నీతి, నిజాయితీ, చట్టబద్ధతకు పెద్దపీట వేసే చంద్రబాబు వ్యక్తిత్వానికి మరోసారి సమున్నతంగా తలెత్తుకుని నిలబడేలా తెలుగు ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు.

చంద్రబాబు నాయుడు లక్ష్యంగా రాజధాని భూముల్లో ఇన్ సైడర్ ట్రేడింగ్, ఇన్నర్ రింగ్ రోడ్, స్కిల్ డెవలప్ మెంట్ లో అక్రమాలంటూ తప్పుడు కేసులు నమోదు చేశారు. వారి ఆరోపణలకు కనీస ఆధారాలు చూపలేకపోయారని, ఐదేళ్ల జగన్ పాలనలో చంద్రబాబునాయుడుపై 12కు పైగా తప్పుడు కేసులు నమోదు చేశారని,విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ విభాగాధిపతిగా ఉన్న కొల్లి రఘురామిరెడ్డి చంద్రబాబునాయుడు, నారా లోకేష్ ను వేధించడమే లక్ష్యంగా పనిచేశారని,సిట్ ఇన్ చార్జ్ గా రఘురామిరెడ్డిని నియమించి ఫైబర్ నెట్, స్కిల్, అమరావతి కేసుల్లో టీడీపీ నేతలను వేధించారని విమర్శించారు.

అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తోందని అన్నారు.

వృద్ధాప్య పింఛన్ రూ.4 వేలకు పెంచడం, 16347 ఉద్యోగాలతో మెగా డీయస్సీ, స్కిల్ సెన్సస్, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, శరవేగంగా ప్రజా రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణం, ప్రకృతి విపత్తుల సమర్ధ నిర్వహణ వంటి వాటిపై చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు.

ఐదేళ్ల జగన్ పాలన, లూటీలు, నేరాలు, కక్షలకు, కార్పణ్యాలతో కాలం వెళ్లబుచ్చితే, కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళుతోందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# ఉత్తరాంధ్ర విలవిల

*(మొదటి పేజీ తరువాయి)*

తెలంగాణలో నేటి నుంచి వరుసగా మూడు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ స్పష్టం చేసింది. హైదరాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి–కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురియవచ్చని తెల్పింది. దీంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

మరోవైపు ఏపీలో నేడు, మంగళవారాల్లో భారీ నుంచి అతి భారీవర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణశాఖ హెచ్చరించింది. దీని ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లో అధికంగా ఉంటుందని తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది.క ఏలూరు, అల్లూరి, ఉభయ గోదావరి, ఎన్టీఆర్ శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి.. ముఖ్యంగా అల్లూ రి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

## గత ప్రభుత్వ నిర్లక్ష్యం నేడు ప్రజలకు శాపంగా మారింది.!

**- ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.**

*(మొదటి పేజీ తరువాయి)*

గత ప్రభుత్వంలో పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చింది. కష్టాల్లో ఉన్న పంచాయతీలను ఆదుకోవడం బాధ్యతగా తీసుకున్నాను.బుడమేరుకు సంబంధించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా వంటి వ్యవస్థ కంటే ముందుగా ఆక్రమణలు చేసిన వారితో మాట్లాడాలి.బుడమేరు ఆక్రమణలు చాలా మంది తెలిసో తెలియకో చేసిన వారు ఉన్నారు. ఆక్రమణ స్థలం అని తెలియక కొన్నవారు కూడా ఉన్నారు. ముందుగా ఆక్రమణలు గుర్తించి అందరితో కలిసి కూర్చుని మాట్లాడి చర్యలు తీసుకుంటే మంచిది అన్నది నా వ్యక్తిగత అభిప్రాయం. నదీ పరివాహక ప్రాంతాలు వాగు పరివాహక ప్రాంతాల్లో కట్టడాలపై ప్రజల్లో చైతన్యం రావాలి. అనుకోకుండా వచ్చిన భారీ వర్షాలతోనే ఈ పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రమంతటా ఈ వర్షాలున్నాయి. వరద విపత్తు నుంచి కోలుకోవడానికి విజయవాడకు కాస్త సమయం పట్టొచ్చు. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో కూడా వరదలు విపత్తులు వచ్చిన వేళ కోలుకోవడానికి సమయం పడుతుంది.వరద బాధితులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాత్రింబవళు పని చేస్తున్నారు. అధికారులను దగ్గరుండి అప్రమత్తం చేసి అలాగే వరద బాధితులకు సహాయం చేయడంలో ప్రభుత్వం చొరవ చూపింది.

# ప్రజల కోసం జీవితాంతం పనిచేస్తాను..!

*(మొదటి పేజీ తరువాయి)*

ఈ యుద్ధం రేపటితో ముగిస్తే.. ఇక రాష్ట్ర పునర్నిర్మాణంపై దృష్టి పెడతామన్నారు. 9 రోజుల్లో విజయవాడ నగరాన్ని సాధారణ స్థితికి తీసుకువచ్చామన్నారు. సింగ్‌నగర్‌లో వరద వచ్చిన తొలి రోజు తాను పర్యటించినప్పటికీ, ఇప్పటి పరిస్థితుల్లో చాలా పురోగతి కన్పించిందన్నారు. తొలి రోజు ప్రజలు చాలా బాధగా ఉండటం చూశానని, 9వ రోజు తమ ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న పూర్తి నమ్మకం చూశానని తెలిపారు. ప్రజలు సర్వస్వం కోల్పోయారని, వారిని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చాలా గృహాలు దెబ్బతిన్నాయని, ఇళ్లలో చెడిపోయిన వస్తువులను బాగు చేసేందుకు అర్బన్ కంపెనీకి బాధ్యతలు అప్పగిస్తామన్నారు. వస్తువులు రిపేర్ చేసేందుకు అవసరమైన ప్లంబర్, ఎలక్ట్రీషియన్, కార్పెంటర్ తదితరులు కావాలంటే ఆన్ లైన్ ద్వారా బుక్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ సెల్ ఫోన్ వినియోగించడం నేర్చుకోవాలని సూచించారు. అర్బన్ యాప్ వినియోగంపై ప్రజల్లో చైతన్యం పెంచుతామన్నారు. తద్వారా ఇంటివద్దే అన్ని సేవలు అందుతాయన్నారు.

వరదల వల్ల కట్టు బట్టలు తప్ప అన్నీ పోగొట్టుకోవడం శోచనీయమన్నారు. ఆప్కో, ఇతరత్రా సంస్థల దగ్గర ఎన్ని దుస్తులు ఉంటే అన్నీ తెప్పించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంట్లో ఉండే వారికి తలా ఒక జత దుస్తులు అందజేస్తామని హామీనిచ్చారు.. ఎప్పుడూ లేని విధంగా ఇళ్లలో ఫైర్ ఇంజిన్లతో బురద తొలగిస్తున్నామన్నారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని, ఎవరూ అధైర్యపడవద్దన్నారు. విజయవాడను ఫైలట్ ప్రాజెక్టుగా తీసుకుంటామన్నారు.

ముంపు ప్రాంతాల్లో ప్రజలకు హెలికాప్టర్లు, డ్రోన్ల ద్వారా ఆహారం సరఫరా చేసామని తెలిపారు. సకాలంలో నిత్యావసర వస్తువులు, డ్రైఫుడ్ అందించామన్నారు. కూరగాయలు రూ.2, రూ.5, రూ.10కే ఇస్తున్నామన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు శక్తిని, భరోసానిస్తున్నామన్నారు. విపత్తు సమయంలో డబ్బుల గురించి కాదు మానవత్వం గురించి, మనిషి గురించి ఆలోచిస్తున్నామన్నారు. చివరి వ్యక్తికి న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌కు ప్రజలు స్పందించాలని కోరారు. ప్రజలు అభిప్రాయం తెలిపితేనే తమకు వాస్తవాలు తెలుస్తాయని తద్వారా నాణ్యమైన సేవలు అందించేందుకు వీలుంటుందని పేర్కొన్నారు.బుడమేరుపై గత ప్రభుత్వం అనుసరించిన విధానాలతో లక్షలాది మంది ప్రజలు బాధలు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాధినేత చేసిన పాపాల ప్రజలకు శాపాలుగా మారాయని ఆరోపించారు. బుడమేరు నుంచి కొల్లేరుకు నీరు వెళ్లకుండా కబ్జాలు చేశారని తెలిపారు.మంత్రులు నిమ్మల రామానాయుడు, నారా లోకేష్ లు బుడమేరు గండ్లు పూడ్చే కార్యక్రమం చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఇతర మంత్రులు, ఐఏఎస్ అధికారులు, పోలీసులంతా అక్కడే ఉండి రేయింబవళ్లు పనిచేశారన్నారు. బోట్ల ద్వారా ప్రకాశం బ్యారేజీని ఢీ కొట్టించే కుట్రకు కొందరు పన్నాగం పన్నారని విమర్శించారు. భారీ బోట్లకు లంగర్ ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో తమ అనుకూల మీడియా ద్వారా ప్రతిరోజు తమపై విషం చిమ్మే ప్రయత్నం చేయడం బాధాకరమన్నారు.

గత ఐదేళ్లలో ఎలాంటి పాలన జరిగిందో ప్రజలు ఆలోచించాలని కోరారు. నేరస్థులను నమ్మితే మాత్రం నాశనమే ఎదురవుతుందన్నారు. గత ప్రభుత్వం 10 లక్షల కోట్ల అప్పులు చేసిందని, అప్పులు ఇచ్చే పరిస్థితి కూడా లేదని తెలిపారు. ప్రభుత్వానికి కూడా ఇబ్బందులు ఉన్నాయని అయినప్పటికీ ప్రజల కోసం పని చేస్తున్నామన్నారు. సకాలంలో ఎవరికైనా సాయం అందకపోయినా ఆందోళన చెందవద్దని తెలిపారు.

ప్రజలంతా తిరిగి కోలుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రజలు నిలదొక్కుకునేలా పని చేస్తామన్నారు. ఏ ఒక్క వ్యక్తికి అన్యాయం జరగకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలు టెక్నాలజీని వినియోగించాలని కోరారు. టెక్నాలజీతో ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో మన జీవితంలో టెక్నాలజీ వల్ల సమూల మార్పులు వస్తాయని అందుకే ప్రతి ఒక్కరూ సెల్ ఫోన్ వాడకం ద్వారా తమ పనులన్నీ అయ్యే విధంగా శ్రీకారం చుడతామన్నారు. ఇంట్లో ఉంటూనే ప్రపంచంతో మమేకం అవ్వొచ్చు... తక్కువ సమయం పని చేసి ఎక్కువ ఉపాధి సృష్టించుకోవచ్చన్నారు.. కష్టపడి సంపాదించడం రోజూ చేసేదే కానీ తెలివితేటలతో సంపాదిస్తే మరింత సంపాదించవచ్చని సూచించారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు మంచి సేవలు అందించాలన్నదే మా తపన.. భవిష్యత్ లో ఇలాంటి సమస్య పునరావృతం కావకుండా చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# బురద రాజకీయానికి బ్రాండ్ అంబాసిడర్ వైఎస్ జగన్..!

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 09: ఏపీ మంత్రి నారా లోకేశ్ వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై ఫైర్ అయ్యారు. ప్రతిపక్ష హోదా డిమాండ్ చేస్తున్న మీకు ఆ హుందాతనం ఉందా జగన్ అంటూ ప్రశ్నించారు. బురద రాజకీయానికి బ్రాండ్ అంబాసిడర్ గా మారి అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తున్నారంటూ లోకేశ్ మండిపడ్డారు. పాస్ పోర్ట్ సమస్య లేకపోతే ఎప్పుడో లండన్ ఎగిరిపోవాల్సిన జగన్.. బెంగళూరు ప్యాలస్ లో రిలాక్స్ అవుతున్నాడు. 74ఏళ్ల వయస్సులో క్షణం తీరిక లేకుండా వరద బాధితులకు సాయం అందిస్తున్న చంద్రబాబు నాయుడుపై విమర్శలు చేయ్యడానికి మనస్సు ఎలా వచ్చింది జగన్ అంటూ లోకేశ్ ప్రశ్నించారు.

విపత్తులు వచ్చి ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు సొంత డబ్బుతో కనీసం పులిహోర ప్యాకెట్ అందజేసిన చరిత్ర మీకు లేదు.. పైగా మీరు ప్రకటించే సెల్ఫ్ చెక్స్ కథ అందరికీ తెలిసిందే అంటూ జగన్ పై లోకేశ్ విమర్శలు చేశారు. నాడు చంద్రబాబు బుడమేరు ఆధునీకరణకు రూ.464 కోట్లు కేటాయించి పనులు ప్రారంభిస్తే వైసీపీ హయాంలో రివర్స్ పాలనలో పనులు నిలిపి ఇప్పుడు విపత్తుకు ప్రధాన కారణం అయ్యారు. బుడమేరు పొంగడానికి ప్రధాన కారణం జగన్.. ఇది జగన్ మేడ్ డిజాస్టర్.

ఆధునీకరణ, మరమ్మతు పనులు ఆపేశారు. సుమారుగా రూ. 500 కోట్లు విలువైన 600 ఎకరాలు వైసీపీ నాయకులు కబ్జా చేశారని లోకేశ్ ఆరోపించారు.


2022 లోనే గండి పడినా అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి పట్టించుకోలేదు. ఐదేళ్ళలో సరైన నిర్వహణ లేదు. విజయవాడ నగరంలో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ పనులు ఆపేశారు. మీ పాలన వైఫల్యాలే నేడు ప్రజల కష్టాలకు కారణమని జగన్ పై లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని సమస్యలను అధిగమిస్తాం. చివరి వరద బాధితుడికి సాయం అందించే వరకూ విశ్రమించం అని లోకేశ్ అన్నారు.

# వరద సహాయక చర్యల్లో చంద్రబాబు వైఫల్యం.!

**-మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నెల్లూరు సెప్టెంబర్ 09:
రాష్ట్రంలో వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దాన్ని కప్పి పుచ్చుకోవడానికే సీఎం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ముందస్తు జాగ్రత్తల్లోనే కాకుండా, సహాయక చర్యల్లో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన స్పష్టం చేశారు. ఎంతసేపూ గత ప్రభుత్వాన్ని, జగన్‌ను నిందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని, తమ పార్టీ నేతలను టార్గెట్ చేసి కేసులతో వేధించడం సీఎం చంద్రబాబు దినచర్యగా మారిందని దుయ్యబట్టారు. బుడమేరుకు సరిగ్గా 60 ఏళ్ళ క్రితమే వరద వచ్చి అప్పట్లోనే పది మంది మరణించిన విషయాన్ని ప్రస్తావించిన కాకాణి, ఇవన్నీ చంద్రబాబుకు తెలియదా? అని ప్రశ్నించారు.

చంద్రబాబు.. మీది రియల్ టైం గవర్నెన్స్ అంటారు కదా?. మరి ఇవన్నీ ముందే ఎందుకు పసిగట్టలేదని కాకాణి ప్రశ్నించారు. కృష్ణానదిపై ఫ్లాష్ ఫ్లడ్స్ వస్తే ఫ్లడ్ కుషన్ ఎందుకు



చేయలేకపోయారో సమాధానం చెప్పాలన్నారు. ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా? అని గట్టిగా నిలదీసిన ఆయన, ఇరిగేషన్ శాఖ ప్రభుత్వానికి అలెర్ట్ ఇచ్చినా చంద్రబాబుకు ప్రజల ప్రాణాలంటే లెక్కలేకపోవడం వల్లే ఇంతమంది ప్రాణాలు కోల్పోయారని, ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనన్నారు. లక్షలాది జనాన్ని గాలికొదిలేసి, చంద్రబాబు మాత్రం తన అక్రమ కట్టడం నుంచి పారిపోయి కలెక్టరేట్‌ను పునరావాస కేంద్రంగా మార్చుకున్నారన్నారు. జనాన్ని మాత్రం తరలించలేదని, పైగా తన ఇల్లు మునిగిపోయిందంటే పరువు పోతుందని కలెక్టరేట్‌లో ఉంటూ కలరింగ్ ఇచ్చారని కాకాణి ఎద్దేవా చేశారు.

వర్షాలు, వరదల వల్ల ఉద్యానపంటలు లక్షలాది ఎకరాలు నీట మునిగాయన్న కాకాణి, గతంలో తమ ప్రభుత్వంలో ఇలా జరిగితే, వెంటనే రైతులను ఆదుకున్నామని గుర్తు చేశారు.

చంద్రబాబు తక్షణమే రైతులకు న్యాయం చేయాలని కోరారు. అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజల దృష్టి మళ్లించడానికి చంద్రబాబు, డైవర్షన్ పాలిటిక్స్ మొదలుపెట్టారన్న ఆయన, ఎక్కడో బోట్లు కొట్టుకుపోతే దానికి వైఎస్ఆర్‌సీపీకు ముడి పెట్టడం కుట్రలో భాగమేనన్నారు.స్కిల్ స్కామ్‌లో పక్కా ఆధారాలతో చంద్రబాబును అరెస్టు చేస్తే, అది అక్రమ అరెస్ట్ అంటూ ఎల్లో మీడియా గగ్గోలు పెట్టిందన్న మాజీ మంత్రి, అన్ని ఆధారాలు ఉండబట్టే, చంద్రబాబును జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారని చెప్పారు. చంద్రబాబుకు భజన చేసే మీడియా జాకీలు పెట్టి మరీ బాకాలు ఊదుతోందని, ఆయన ప్రాణాలు ఫణంగా పెట్టి వరద ప్రాంతాల్లో తిరుగుతున్నారని అదేపనిగా ఊదరగొడుతున్నారని ఆక్షేపించారు.

ఇప్పటికైనా చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ మాని, వరద ప్రాంతాల్లో పరిస్థితులను చక్కదిద్దాలని, బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# ప్రభుత్వం నిర్ణయించిన రవాణా ధరలకే ఇసుక సరఫరా.

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.




ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 09: ఈనెల 11వ తేదీ నూతన ఉచిత ఇసుక విధానాలు రానున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఇసుక సరఫరా చేయాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి లారీ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ సభ్యులను కోరారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉచిత ఇసుక రవాణా ధరల నిర్ధారణపై ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం జరిపారు. ఆర్టీఓ శివారెడ్డి, భూగర్భ గనుల శాఖ ఏడి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఇసుక రీచులు, స్టాక్ యార్డులు లేవని సమీప జిల్లాల నుండి ఇసుక సరఫరా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో స్టాక్ యార్డు ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఇప్పటివరకు 197 టెన్ టైర్స్ వాహనాలను రిజిస్టర్ చేసి ఆన్లైన్లో ఉంచామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు లారీ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ సభ్యుల అభిప్రాయం సేకరించి నివేదికలు ఇవ్వాలని సూచించిందన్నారు. ఈ మేరకు. లారీ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కిలోమీటర్ కు ఏడు రూపాయలు చొప్పున ధర నిర్ధారించాలని ట్రాన్స్పోర్ట్ ప్రతినిధులు ఏకాభిప్రాయంతో కలెక్టర్ ను కోరారు. పది టైర్లకే పరిమితం కాకుండా 12,14,16 టైర్లకు కూడా అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. జిల్లాలో ఇసుక నిలువలు లేనందున సమీప జిల్లాల నుండి ఇసుక తెచ్చుకోవాలంటే దూరం అవుతున్న నేపథ్యంలో టోల్ గేట్లు, డీజిల్ రేట్లు అధికంగా అవుతాయని రేటు విషయంలో వెసులుబాటు కల్పించాలని కలెక్టర్ ను కోరగా సంబంధిత అంశాలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇస్తోందని కేవలం రవాణా చార్జీలు మాత్రమే వినియోగదారులు భరించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# గణేష్ కమిటీ ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 09: నంద్యాల పట్టణంలోని 37 వ వార్డు నందమూరి నగర్ టిడిపి ఇంచార్జ్ మరియు మాజీ కౌన్సిలర్ మామిడి ఉషారాణి , మామిడి నాగరాజు కుమార్ ఏర్పాటుచేసిన గణేష్ పూజా కార్యక్రమం నందు ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సును కాంక్షిస్తూ... వినాయక చవితి వేడుకల్లో భాగంగా మూడో రోజైన నేడు నందమూరి నగర్ నందు ఏర్పాటు చేసిన గణనాథుని మండపంలో ఘనంగా పూజలు నిర్వహించామని. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడు గణాలకు అధిపతి అయిన ఆ గణపతి దయతో.. రాష్ట్రంలో అన్ని విఘ్నాలు తొలగి.. ప్రజలకు విజయాలు, సుఖ సంతోషాలను అందించాలని వేడుకున్నారు. గణపతి విద్యకు బుద్ధికి ప్రతిరూపమని.. అటువంటి ఉమామహేశ్వరుల పుత్రుడైన లంభోదరుడి దయతో.. ఏపీలో గత అరాచక పాలన వలన కలిగిన చీకట్లు తొలగి.. అభివృద్ధి వెలుగులు నిండేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు.. వరదలు తగ్గి ప్రజలు ఉపశమనం పొందేలా చూడాలని ప్రార్థించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పట్టు వదలని విక్రమార్కుడిలా నిద్రాహారాలు మానుకొని నిరంతరాయంగా పనిచేస్తున్న సీఎం చంద్రబాబుకు మరింత ఆయురారోగ్యాలు ఇచ్చి.. ఏపీని అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ 1 గా ఉండేలా చూడాలని ఉమా పుత్రున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అశోక్ కుమార్ , మల్లికార్జున , పృధ్విరాజ్ యాదవ్ , అలీ మరియు నందమూరి నగర్ ప్రజలు పాల్గొన్నారు.

# వి వో ఏ లకు 6 నెలల బకాయి వేతనాలు చెల్లించాలి.




ఆంధ్ర ప్రగతినంద్యాల సెప్టెంబర్ 09:

వి వో ఏ లకు 2024 మార్చి నెల నుండి బకాయి ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని అక్రమ తొలగింపులు, వేధింపులు ఆపాలని కోరుతూ ఏపీ వెలుగు వి వో ఏ (యానిమేటర్ల )ఉద్యోగుల సంఘం సిఐటియు ఆధ్వర్యంలోసోమవారం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమానికి వివోఏల సంఘం జిల్లా అధ్యక్షులు కే సోమన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం సిఐటియు జిల్లా కార్యదర్శి వి, బాల వెంకట్ పాల్గొని మాట్లాడుతూ వివోఏలకు 2024 మార్చి నుండి బకాయిలు ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని ఇప్పటివరకు వేతనాలకు సంబంధించి అనేక పర్యాయలు వినతి పత్రం ఇచ్చామని ప్రభుత్వం స్పందించి ఆ పెండింగ్ లో ఉన్న ఆరు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలని అలాగే రెండు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా వివో లను అక్రమ తొలగింపులకు వేధింపులకు గురి చేస్తున్నారని వందలాదిమంది వి వో ఏ లను తొలగించాలని మరికొందరిని తొలగించడానికి లిస్టులు తయారుచేసి ఉద్యోగం నుండి తొలగిపోవాలని వేధిస్తున్నారని అధికారులు స్థానిక నాయకులతో కలిసి నిబంధనలకు విరుద్ధంగా వివోఏలను అక్రమ తొలగింపులకు పాల్పడుతున్న అధికారులపై చర్య తీసుకోవాలి అన్నారు అనంతరం నంద్యాల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సమైక్య జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించకుండా ఏ ఒక్క వివోఏను తొలగించకూడదని గ్రామ సంఘం తీర్మానం ద్వారానే పనులు జరగాలని పీ డి ని ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో వివోఏల సంఘం జిల్లా నాయకులు వెంకటరమణ శంకరయ్య పుల్లయ్య మునిస్వామి శ్రీనివాసులు తో పాటు జిల్లా వ్యాప్తంగా వందమంది వివోఏలు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే తప్ప పనులు చేయరా...!



### -100 రోజుల ప్రణాళిక లక్ష్యాలను అధిగమించండి.
### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 09: ఉపాధి హామీ పనుల లేబర్ బడ్జెట్, ఇళ్ల నిర్మాణాల పురోగతి, పంట నష్ట నమోదు, ఈ క్రాప్ బుకింగ్, ఓడిఎఫ్ ప్లస్ సర్వే తదితర అంశాలలో నిర్దేశించిన ప్రగతి లక్ష్య సాధనలో కొంతమంది మండల క్షేత్రస్థాయి అధికారులు తక్కువ ప్రగతి సాధిస్తున్నారని ప్రశ్నిస్తే తప్ప పనులు చేయరా అని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటనరీ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా క్షేత్రస్థాయిలో 100 రోజుల పనుల ప్రగతిపై లక్ష్యాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లా ప్రగతి లక్ష్యసాధనలో అప్పగించిన పనులు పూర్తి చేయడంలో అలక్ష్యం చేస్తున్నారని. ఏ ఒక్క అధికారికి నేను ముందుండాలి అనేది ఉండదా..? అని కలెక్టర్ ప్రశ్నిస్తూ మనసు పెట్టి పని చేయాలని అధికారులను ఆదేశించారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఉపాధి హామీ పనులకు కేటాయించిన లేబర్ బడ్జెట్ ఆత్మకూరు క్లస్టర్ పరిధిలోని అన్ని మండలాలలో తక్కువగా ఉందని... పనితీరు మెరుగుపరచుకొని నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డోన్, ప్యాపిలి, బేతంచెర్ల తదితర మండలాలలో ఉపాధి హామీ కింద 1,100 ఎకరాలలో చేపట్టిన పండ్ల తోటల పెంపకాన్ని వేగవంతం చేయాలని సూచించారు. అవెన్యూ, ఇన్స్టిట్యూషనల్, బ్లాక్ ప్లాంటేషన్ కింద మొక్కల పెంపకానికి సంబంధించి పిట్టింగ్, కంచే ఏర్పాటు... ప్రతిదానికి ఉపాధి హామీ కింద డబ్బులు ఇచ్చినా పనులు ఎందుకు చేయడం లేదని కలెక్టర్ ప్రశ్నించారు. ఇళ్లు నిర్మాణంలో ఉన్నప్పుడు 90 రోజుల పని దినాలకు సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్ అడగాల్సిన అవసరం లేదని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఆదేశాలు జారీ చేయాలని పంచాయతీ రాజ్ ఎస్ఈని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణ ప్రగతికి సంబంధించి ప్రతి మండలంలో రోజుకు రెండు ఇళ్ళు పూర్తి స్థాయి, పది ఇళ్ళు స్టేజ్ కన్వర్షన్ కు తీసుకురావాలని ఆదేశించినప్పటికీ అత్యల్ప ప్రగతి చూపుతున్నారన్నారు. వందరోజుల ప్రణాళికలో 3,413 గృహాలు పూర్తి చేయాలని లక్ష్యం కాగా ఇప్పటివరకు కేవలం 608 ఇళ్లు మాత్రమే పూర్తి చేయగలిగారన్నారు. కొత్తపల్లి, నందికొట్కూరు, పగిడ్యాల, బేతంచెర్ల, ప్యాపిలి తదితర మండలాలలో తక్కువ ప్రగతి కనిపిస్తోందని ఈ వారం చేస్తామని ప్రతిసారి చెప్పడం సరికాదని కలెక్టర్ తెలిపారు.

అన్నం పెట్టే రైతుకు సపోర్ట్ ఇచ్చేందుకు పంట నష్ట వివరాలను మంగళవారం ఉదయంలోగా నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ వ్యవసాయ రంగ అనుబంధ రంగాల అధికారులను ఆదేశించారు. 4.6 లక్షల ఎకరాలకు సంబంధించి 1.2 లక్షల రైతుల ఈ కేవైసి సంబంధించి కేవలం 41 వేల మందికి మాత్రమే పూర్తి చేశారని ఇంకా 1.10 లక్షల మంది రైతుల ఈకేవైసీ పూర్తి చేయాల్సి ఉందని ఇందుకు సంబంధించి గ్రామ వ్యవసాయ అధికారులు, వీఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గోస్పాడు, బనగానపల్లి, శిరివెళ్ల, బండి ఆత్మకూరు తదితర మండలాలలో తక్కువ ప్రగతి ఉందని పంట నష్ట నమోదు, ఈక్రాప్ బుకింగ్ ఏకకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద పెండింగ్ లో వున్న దరఖాస్తులు పరిశీలించి వాస్తవ నివేదికలను వెంటనే పంపాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆదేశించారు. డేటా బేస్ ప్రకారం పల్స్, ఓడిఎఫ్ ప్లస్ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. 151 సంక్షేమ వసతి గృహాల్లో తనిఖీల నిమిత్తం స్పెషల్ అధికారులను నియమించామని సంబంధిత అధికారుల నివేదిక ఆధారంగా హాస్టల్లో అన్ని మౌలిక వసతులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. హాస్టళ్లలో ఉన్న వసతులను క్రమ పద్ధతిగా వినియోగించుకుంటూ వసతి గృహాలను, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజా విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారం చూపండి.

### -పిజిఆర్ఎస్ కు 187 సమస్యలు.
### -అర్జీలను నిర్ణీత కాల పరిమితి లోపు పరిష్కరించండి
### -అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.





ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 09: ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రజా విజ్ఞప్తులను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం -(పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. డిఆర్వో ఎ. పద్మజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా అధికారులను సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన వినతులపై మరింత ఏకాగ్రతతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్లో పిజిఆర్ఎస్ సిస్టంను పటిష్టం చేశామని... ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా వేగవంతంగా పరిష్కరించుకోవాలన్నారు. దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడటంతో పాటు రీఓపెన్ కాకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.

### పిజిఆర్ఎస్ లో కొన్ని సమస్యలు

1)శిరివెళ్ల మండలం గోవిందపల్లే గ్రామానికి చెందిన ఇందిరమ్మ తన కుమార్తె ఆశాభినీ కామినేనిపల్లే గ్రామానికి చెందిన రాజశేఖర్ ఈ నెల 4 వ తేదీన ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో కిడ్నాప్ చేసి ఎత్తకెళ్ళాడని... అదే రోజు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చిన ఎలాంటి ఫలితం లేదని... ఇప్పటివరకు తన కుమార్తె అతని దగ్గరే ఉన్నది అతనిపై కిడ్నాప్ కేసు పెట్టి తన కూతురును అప్పగించాలంటూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

2) నంద్యాల మండలం బ్రాహ్మణపల్లి గ్రామ వాస్తవ్యురాలు చెన్నమ్మ తన భర్త పేరు మీద గ్రామ పొలిమేరలో సర్వే నంబర్ 53 లో 1.12 ఏకరాల భూమి ఉందనీ... 2023 లో తన భర్త మరణించారని... ఆయన పేరు మీద ఉన్న భూమిని ఆన్లైన్, పాస్పుస్తకాలు మార్చి ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.

3)నందికొట్కూరు మండల వాస్తవ్యురాలు వడ్డెమాను రాణేమ్మ గత 40 సంవత్సరాల నుండి నందికొట్కూరులోని సర్వే నంబర్ 196 లో 3 ఏకరాల భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని... సీపీఎం వారు ఆ పొలంలో ఇప్పుడు జెండాలు పాతారని సంబంధిత భూమికి సంబంధించి డీ - పట్టా మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 187 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విథిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# టెర్రరిస్టు పాలనను తలపించేలా జగన్ పాలన.

### -మంత్రి ఎన్ఎండి ఫరుక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 09: చంద్రబాబు అభివృద్ధి సంక్షేమం సామాజిక న్యాయం ధ్యేయంగా పాలం చేశారని నీతి నిజాయితీ చట్టబద్ధత పారదర్శకత చంద్రబాబు ప్రత్యేకత అని అందుచేతనే చంద్రబాబు అక్రమ అరెస్టు చేస్తే అన్ని వర్గాలకు అతీతంగా రాష్ట్ర ప్రజలందరూ ఖండించారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు అరెస్టు అయినప్పుడు అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం ప్రకటించాయని. దేశవ్యాప్తంగా మద్దతు పలికాయని, 70 దేశాలలో చంద్రబాబుకు సంఘీభావంగా ప్రదర్శనలు చేశారన్నారు. విడుదలైన రోజు రాజమండ్రి నుంచి విజయవాడ చేరడానికి రాత్రంతా జనం రోడ్డుపై జాగారం చేసి చంద్రబాబుకు స్వాగతం పలకడం వల్ల తెల్లవారేదాకా అంటే 12 గంటలు పట్టిందన్నారు. అరెస్ట్ అయినా ఏ రాజకీయ నేతకు ఇలాంటి సంఘీభావం లేదంటే అతిశయోక్తి కాదని మంత్రి ఫరూక్ తెలిపారు.



జగన్ తన లూటీ నుండి ప్రజల దృష్టి మళ్ళించడానికి అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు గారే లక్ష్యంగా రాజధాని భూముల్లో ఇన్ సైడర్ ట్రేడింగ్ , ఇన్నర్ రింగ్ రోడ్డు , స్కిల్ డెవలప్మెంట్ లో అక్రమాలంటూ తప్పుడు కేసులు నమోదు చేశారని వారి ఆరోపణలకు కనీస ఆధారాలు చూపలేకపోయారన్నారు . అయితే ఐదేళ్ల జగన్ పాలనలో చంద్రబాబు నాయుడు పై 12 కు పైగా తప్పుడు కేసులు నమోదు చేశారని. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ విభాగాధిపతిగా ఉన్న కొల్లి రఘురామిరెడ్డి చంద్రబాబు నాయుడు నారా లోకేష్ గార్లను వేధించడమే లక్ష్యంగా పనిచేశారన్నారు. సిట్ ఇంచార్జి రఘురామిరెడ్డిని నియమించి ఫైబర్ నెట్ , స్కిల్ , అమరావతి కేసుల్లో టిడిపి నేతలకు వేధించేందుకు ప్రయత్నించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నవ్యాంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తుందని, వృద్ధాప్య పింఛన్ 4000 పెంచడం 16347 ఉద్యోగాలతో మెగా డీఎస్సీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు అన్న క్యాంటీన్లు పునరుద్ధరణ ప్రజా రాజధాని అమరావతి పోలవరం నిర్మాణం ప్రకృతి విపత్తుల సమర్థ నిర్వహణ వంటి వాటిపై దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఐదేళ్ల జగన్ పాలన లూటీలు నేరాలు కక్షలకు కార్పన్యాలతో కాలం వెలబుచ్చితే కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళు తుందని మంత్రి ఫరూక్ తెలియజేశారు.

# ఆర్యవైశ్య కుటుంబంలో మల్టీ స్టార్స్ భవనాశి సోదరులు



-నంద్యాల ప్రజల ప్రేమ,ఆశీర్వాదాలతో పదవులు వచ్చాయి.
-నంద్యాలకు మరింత పేరు తీసుకొస్తాం.
-రాష్ట్ర వ్యాప్తంగా నంద్యాల ఆర్యవైశ్యులు కు మంచి పేరు తెచ్చింది భవనాశి కుటుంభమే.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 09:**
నంద్యాల ప్రజలు మాపై ఉన్న ప్రేమ,ఆప్యాయత,ఆశీర్వాదాలతోనే ఇద్దరికీ మంచి పదవులు వచ్చాయని నంద్యాల ప్రజల రుణం తీర్చు కోలేమని నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రథమ



అధ్యక్షులు భవనాశి నాగ మహేష్,కాశీ అన్నపూర్ణ సముదాయాలు,నంద్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భవనాశి శ్రీనివాసులు( వాసు) లు పేర్కొన్నారు.ఆదివారం రాత్రి జయంత వెజ్ వరల్డ్ లో మామిడి నాగరాజు అధ్యక్షతన శ్రీనివాస నగర్,పద్మావతి నగర్, సంజీవనగర్ శ్రీ వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో భవనాశి సోదరులను ఘనంగా సన్మానించారు.మొదట జ్యోతిప్రజ్వలన చేసి ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి చిత్ర పటానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా భవనాశి సోదరులు మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులకు



పాదాభివందనం చేస్తూ వారి సేవా మార్గంలోనే నడుస్తున్నామని అన్నారు.నంద్యాల ప్రజలు మా సోదరులపై చూపిస్తున్న ప్రేమ,ఆప్యాయత,ఆశీర్వాదలతోనే ఉన్నత పదవులు వచ్చాయని అన్నారు.నంద్యాల ప్రజలు రుణం టెర్చుకోవాలంటే ఏమిచ్చినా తీర్చు కోలేమన్నారు. కాశీ అన్నసాత్రం సముదాయాల అధ్యక్షులుగా ఏకగ్రీవం కావడానికి టీజీవెంకటేష్,టీజీ భరత్,మరి కొందరు సహకారంతోనే ఈ పదవి లభించిందని అన్నారు.రాష్ట్రం నలుమూలలా ఎందరో దాతలు ఉన్నారని,వారి సహకారం మరువలేనిదని,దాతలు దేవుళ్ళతో సమానమని అభివర్ణించారు.వారణాశి,తిరుపతి,షిరిడీ,హరిద్వార్,హైదరాబాద్ ప్రాంతాల్లో కాశీ అన్నపూర్ణ వాసవి సత్రాలు ఉన్నాయని అన్నారు.కాశీ అన్నపూర్ణ సత్రం 1999 లో ప్రారంభించారని ఎందరో మహానుభావులు విరాళాలు ఇచ్చి అంచెలంచెలుగా అభివృద్ధి చేశారన్నారు.శ్రీశైలంలో 84 రూములతో కాశీ అన్నాసత్రం ఏర్పాటుకు భూమి పూజ జరిగిందని అన్నారు.వారణాశిలో 100 గదులతో మరో సంత్రం ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.అరుణాచలంలో సైతం కాశీ అన్నపూర్ణ వాసవి సత్రం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని అన్నారు.నంద్యాల ప్రజలకు మేము చేసిన సేవ చాల తక్కువని పెద్దలు ఎందరో కోట్లు విలువచేసే స్థలాలు విరాళాలు ఇచ్చారని వారందరికీ పాదాభివందనం చేస్తున్నామని అన్నారు.వక్తలు మాట్లాడుతూ భవనాశి శ్రీరామ మూర్తి ఉమ్మడి జిల్లాలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా పని చేసే టైం లో జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు తిరిగి శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయాలు కట్టించడానికి కృషిచేసారని అన్నారు.రాష్ట్రంలో అన్ని దేవాలయాలకు ఆర్థికంగా ఎదుకొనేవారు ఆర్యవైశ్యులు అని గుర్తుచేశారు.నంద్యాల ఆర్యవైశ్య సోదరుల్లో మల్టీ స్టార్స్ ఎవరంటే భవనాశి సోదరులే అని చెప్పక తప్పదన్నారు.వేప, రావి చెట్టు కలిస్తే అశ్వర్థ నారాయణ వృక్షం అని ఎలా పిలుస్తా మో ,సమాజానికి సేవచేసే ఇలాంటి సోదరులను అశ్వర్థ నారాయణ వృక్షం లాంటి వారని కొనియాడారు.న్యాయకత్వ పటిమలు అధికంగా ఉండడంతో సాటి మనిషికి ఉపయోగపడతారని అన్నారు.భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు.అనంతరం ప్రముఖులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ సెప్టెంబర్ 09: నంద్యాల నియోజకవర్గ మిట్నాల గ్రామం టిడిపి నాయకులు అడ్వకేట్ శీలం రాజేశ్వర్ రెడ్డి ఆహ్వానం మేరకు మిట్నాల గ్రామంలో ఏర్పాటుచేసిన సర్వజన గణేష్ ఉత్సవ మండలి వినాయక నిమర్జనా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ గత మూడు రోజుల నుంచి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొంది ఈరోజు ఆ గణనాధుని నిమజ్జనం చేస్తున్న తరుణంలో ఆ విఘ్నేశ్వరుడు ప్రజలందరికీ మేలు చేయాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం అక్కడికి విచ్చేసినటువంటి భక్తాదులకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అలాగే నిమజ్జనం సమయంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శీలం నాగమహేశ్వర్ రెడ్డి , రవి శేఖర్ రెడ్డి అడ్వకేట్ ప్రసాద్ అశోక్ కుమార్ మల్లికార్జున, పృధ్విరాజ్ యాదవ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం గ్రామంలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ సెప్టెంబర్ 09: నంద్యాల జిల్లాలో బీమవరం గ్రామలలో లో హెచ్ఐవి/ఎయిడ్స్ మరియు సుఖ వ్యాధుల పట్ల అవగాహన. ఈ కార్యక్రమంలో మీరమ్ రెడ్డి మాట్లాడుతూ హెచ్.ఐ.వి వ్యాధి పట్ల వలస కూలీల మరియు గ్రామ ప్రజలకు హెచ్.ఐ.వి పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల హెచ్.ఐ.వి కి గురికాకుండా చూసుకోవచ్చని, చికిత్స కన్నా నివారణ మంచిదని తెలిపారు. హెచ్.ఐ.వి కేవలం అరక్షిత లైంగిక సంపర్కాలు, హెచ్.ఐ.వి ఉన్న గర్భిణీ నుండి పుట్టబోయే బిడ్డకు, హెచ్ఐవితో కలుషితమైన సూదులు సిరంజీలు, పరీక్షింపబడని రక్తము ద్వారా మాత్రమే సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రులలో హెచ్.ఐ.వి పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని అలాగే పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.



మాట్లడుతూ హెచ్.ఐ.వి. ఉంది అని నిర్ధారణ అయితే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏఆర్టీ కేంద్రాలు, లింక్ ఏఆర్టీ కేంద్రాల ద్వారా ఉచితంగా ఏ ఆర్ టి మందులు అందుబాటులో ఉన్నాయని, మందులు వాడుతూ, వైద్యుల సలహాలు పాటించినట్లయితే ఎటువంటి ఆరోగ్య పరమైన ఇబ్బందులు లేకుండా జీవితం కొనసాగించవచ్చు అని తెలియచేసారు. హెచ్.ఐ.వి. ఉందనే కారణంతో వివక్ష చూపకూడదు అని, అది హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ చట్టం - 2017 ప్రకారం శిక్షార్హమైన నేరమని తెలియచేసారు.

హెచ్.ఐ.వి. పట్ల ఎటువంటి సందేహాలు/ అనుమానాలు ఉన్నా జాతీయ హెల్ప్ లైన్ 1097 కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని తెలియచేసారు ఉమ్మడి కర్నూల్ జిల్లాలో ఆగస్టు 12 నుండి అక్టోబర్ 12 వరకు 200 గ్రామాల్లో అవగహన సదస్సులు ఉంటాయి, యువత, మహిళలు పొదుపు సంఘలు, కార్మికులు గ్రామా ప్రజలను భాగస్వాములు చెయ్యాలి అని చేప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిరమ్ రెడ్డి సూపర్ వైజర్, పంచాయతీ సెక్రటరీ ప్రసన్నలక్ష్మీ స0య ,కనక తమ సీ యాచ్ ఓ మహాలక్ష్మి, ప్రశా0తి ఏ ఎన్ ఎం అంగన్వాడీ టీచర్,దానమ లింక్ వర్కర్, సురేష్ బాబు ఆశ వర్కర్స్ నయేమి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ప్రకాశం బ్యారేజీ గేట్ల రిపేర్ పనులు విజయవంతం.!

### -కన్నయ్య నాయుడికి సన్మానం.

**-5 రోజుల్లోనే పనులు పూర్తి సమర్థవంతంగా పనిచేస్తున్న 67, 69, 70వ గేట్లు.**
**-నిపుణులు కన్నయ్య నాయుడు పర్యవేక్షణలో పనులు పూర్తి చేసిన ఇంజనీర్లు.**

ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 09: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రకాశం బ్యారేజీకి వరద పోటెత్తిన విషయం తెలిసిందే. అయితే వరదలో కొట్టుకొని వచ్చిన బోట్లు బలంగా తాకడంతో దెబ్బతిన్న బ్యారేజీ 67, 69, 70 గేట్ల మరమ్మతులు ఇవాళ (సోమవారం) పూర్తయ్యాయి. బ్యారేజీ వద్ద మరమ్మతు పనులు ముగిశాయి. ఇరిగేషన్ నిపుణుడు కన్నయ్య నాయుడు మార్గదర్శకత్వంలో బెకెమ్ ఇన్ఫ్రా సంస్థకు చెందిన



ఇంజినీర్లు పనులు పూర్తి చేశారు. స్టీల్‌తో తయారు చేసిన భారీ కౌంటర్ వెయిట్లను ఇంజినీర్లు అమర్చారు.
కాగా 5 రోజుల్లో మరమ్మతు పనులు పూర్తయ్యాయని అధికారులు ప్రకటించారు. ప్రాజెక్టు మరమ్మతు పనుల్లో కీలక సూచనలు చేసిన నిపుణుడు కన్నయ్య నాయుడిని ఇంజినీర్లు సత్కరించారు. ఈ సందర్భంగా కన్నయ్య నాయుడు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారం, ప్రోత్సాహంతోనే పనులు త్వరగా పూర్తి చేశామని అన్నారు. ఏపీలో లక్షల ఎకరాల్లో పంటను కాపాడటం ఆనందంగా ఉందని, అన్నదాతలకు నష్టం వాటిల్లకూడదనే ఉద్దేశంతో రేయింబవళ్లు కృషి చేసి మరమ్మతు పనులను పూర్తి చేశామని చెప్పారు. దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ మూడు గేట్లు ఇప్పుడు సమర్థవంతంగా పని చేస్తున్నాయని కన్నయ్య నాయుడు చెప్పారు. తుంగభద్ర, ప్రకాశం బ్యారేజీ గేట్లకు మరమ్మతులు చేసి పంట పొలాలను రక్షించడం సంతోషం కలిగించిందని ఆయన వ్యాఖ్యానించారు.

## శానిటేషన్ కార్మికుల కనీస వేతనం 26,000 ఇవ్వాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 09: నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల కనీస వేతనం 26,000 ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వి బాల వెంకట్ డిమాండ్ చేశారు.సోమవారం ఉదయం గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేసే శానిటేషన్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి వి, బాల వెంకట్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే శానిటేషన్ కార్మికుల కు కనీస వేతనం 26,000 ఇవ్వాలని అలాగే వారికి పిఎఫ్ స్లిప్పులు ఏ నెల కు అనేలా లో ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న రెండు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గతంలో నాలుగు నెలల పెండింగ్లో ఉన్న వేతనాలు మొన్న పండగ ముందు రోజు ఇచ్చారని అందుకోసం కార్మికులందరూ పండగ చేసుకున్నారని అలాగే ఇంకా రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు చెన్నయ్య,, గురు శేఖర్, మహేష్, పుల్లయ్య సుబ్బమ్మ సునీత సరస్వతి సర్వాంజనేలు శ్యామల తోపాటు శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

## నాన్ టీచింగ్ ఉద్యోగుల అక్రమ టైం స్కేల్ రద్దు చేయాలి

ఆంధ్ర ప్రగతి కర్నూలు సెప్టెంబర్ 09:




ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నాన్ టీచింగ్ ఉద్యోగులకు వర్తింపచేసిన అక్రమ టైం స్కేల్ రద్దు చేయాలని కోరుతూ సోమవారం టిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఎన్ టి కె నాయక్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప ,అంబెడ్కర్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మధుకృష్ణ మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయం విద్యార్థులు చెల్లించినటువంటి ఫీజులను విద్యా ర్థుల సంక్షేమానికి నిధులు ఖర్చు పెట్టకుండా విద్యార్థులు చెల్లించిన ఫీజులను విశ్వవిద్యాలయ అధికారులు నాన్ టీచింగ్ టైం స్కేల్ ఉద్యోగుల కు అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా జీతభత్యాలు చెల్లిస్తున్నారని , టైం స్కేలు ఉద్యోగుల కు అక్రమంగా పదోన్నతులు కల్పించడముతో పాటు ఏకంగా వారికి రేగులరు ఉద్యోగాలు చట్ట విరుద్ధంగా ఉందని అన్నారు. అదేవిధంగా విశ్వవిద్యాలయానికి అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఉద్యోగము ప్రభుత్వ అనుమతి లేకుండ వీరికి అవరమని నిబంధనలు అతిక్రమించి సుబ్బారెడ్డి ని నియమించు కునేందుకు విశ్వవిద్యాలయ అధికారులు అత్యుత్సాహం చూపుతున్నారు.విశ్వవిద్యాలయం లో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేయాలని అక్రమ నాన్ టీచింగ్ ఉద్యోగుల టైం స్కేలు రద్దు చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ రోజు బ్లాక్‌డే

### టెర్రరిస్ట్‌లా ఐదేళ్లు ఏపీని పరిపాలించిన జగన్ : రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

అమరావతి, ఆంధ్ర ప్రగతి సెప్టెంబర్ 9: వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనలో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ.. ఈ రోజును బ్లాక్ డేగా ప్రకటిస్తున్నామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. మాజీ సీఎం జగన్ రెడ్డి ఒక టెర్రరిస్ట్‌లా గత ఐదేళ్లు ఏపీని పరిపాలించారని విమర్శలు చేశారు. జగన్ రెడ్డి పాలనలో ఎవరికీ నిద్రలేదని ఆరోపించారు. సీఎం చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి కొండను తవ్వి ఎలుకను పట్టుకున్నట్లుగా వ్యవహరించారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విమర్శలు చేశారు.అక్రమంగా చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టారని అన్నారు. రూ.3000 వేల కోట్ల మోసం అంటూ.. 30 పైసలు కూడా బయట పెట్టలేకపోయారని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డి తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎవరి మాన ప్రాణాలనైనా తీస్తారని ఆరోపించారు. నాడు పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని చట్టాన్ని చుట్టంలా వాడుకున్నారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విమర్శలు చేశారు. నేడు పచ్చకామెర్లోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు బెంగళూరులో కూర్చుని జగన్ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. వరదబాధితులకు సాయం చేయకపోగా.. పిచ్చి ప్రేళాపనలు పేలుతున్నారని విమర్శించారు. చంద్రబాబు చొరవతోనే విరాళాలు ఇవ్వడానికి పలువురు ముందుకు వస్తున్నారని వివరించారు. భారీ వర్షాల సమయంలో



యంత్రాంగం చురుగ్గా పనిచేస్తోందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రశంసించారు.కేంద్రమంత్రులు సైతం వచ్చి వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, బాధితులను పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెబుతున్నారని అన్నారు. అబద్దాలను నమ్ముకున్న వైసీపీకి భవిష్యత్ లేదని ఆక్షేపించారు. వైసీపీలో ఆ 11 సీట్లు కూడా పోయి జగన్ ఒక్కడే ఆ పార్టీలో మిగలడం ఖాయమని ఎద్దేవా చేశారు, చంద్రబాబు పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని.. తమ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.